Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 174 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 17-07-2025 పేజీలు :12 వెల :2/-

## న్యాయవాదులు రాజకీయాల్లోకి రావాలి: బిజెపి చీఫ్



హైదరాబాద్: న్యాయవాదులు రాజకీయాల్లోకి రావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపునిచ్చారు. న్యాయం కోసం ఏ విధంగా పని చేస్తున్నారో అదే విధంగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. రామచందర్ రావు గతంలో న్యాయవాది వృత్తిలో ఉంటూ రాజకీయాల్లోకి వచ్చి బిజెపిలో అంచెలంచెలుగా ఎదుగుతూ ఇటీవల పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన సంగతి తెలిసిందే. ఈ మేరకు బుధవారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆయనను సన్మానించింది. ఈ సందర్భంగా రామచందర్ రావు ప్రసంగిస్తూ తానూ మీలాగే న్యాయవాదిగా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలందిస్తున్నానని చెప్పారు. ఒకసారి ఎమ్మెల్సీగా కూడా ఎన్నికయ్యానని ఆయన తెలిపారు. అయితే ఎన్నికల్లో ఓడినా, గెలిచినా తాను నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తున్నానని, ధర్మమార్గాన పయనిస్తున్నానని ఆయన

మిగతా 2లో

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి : డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్ : భవిష్యత్‌లో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్‌లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత నాణ్యమైన కరెంట్ ను రెప్పపాటు కాలంకూడా అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తున్నాం అని చెప్పారు. గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు. గత ఏడాది మార్చి 8న

మిగతా 2లో

## వాటికి ఎపి అంగీకరించడం
# తెలంగాణ ప్రభుత్వ విజయమే



- ఆ విషయం చర్చకు రాలేదు: చంద్రబాబుతో భేటీ అనంతరం మీడియాతో రేవంత్ రెడ్డి!
- బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన రాలేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- అలాంటప్పుడు ఆపాలనే చర్చ కూడా ఉండదని వ్యాఖ్య
- కేంద్రం కేవలం నిర్వాహక పాత్ర పోషించిందన్న రేవంత్ రెడ్డి

తెలంగాణ హక్కులను (ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.
కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఢిల్లీ లో నేడు జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని స్పష్టం చేశారు. కేవలం సమన్వయకర్తగా మాత్రమే వ్యవహరించిందని వివరించారు. రాష్ట్రాల మధ్య పటిష్టమైన చర్చ జరిగేందుకు కేంద్రం వేదిక మాత్రమేనన్నారు .ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న నీటి సమస్యలపై దృష్టి పెట్టిన సమావేశమిది. భవిష్యత్తులో ఇలాంటి అంశాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ చర్చ జరిగింది. రాష్ట్రాల మధ్య

మిగతా 2లో

న్యూఢిల్లీ: రిజర్వాయర్ల వద్ద టెలిమెట్రీల ఏర్పాటు, శ్రీశైలం మరమత్తులకు ఎపి ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో జరిగిన భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా టెలిమెట్రీల ఏర్పాటు శ్రీశైలం వద్ద మరతుత్తలకు ఎపి అంగీకరించడం తమ గొప్పతనమని సిఎం తెలిపారు. భేటీలో బనకచర్ల గురించి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని పేర్కొన్నారు. కృష్ణా జలాల వినియోగంపై నిపుణులు, అధికారులతో త్వరలో కమిటీ ఏర్పాటవుతుందని తెలిపారు. కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సోమవారంలోగా కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. భేటీలో పాటిల్ జడ్జి తరహా పాత్ర పోషించారని అన్నారు. ఒకరినొకరు అనుమానించుకుంటూ పోతే ముందుకు సాగలేమని తెలిపారు.



## వాళ్లకు నిధులు, వీళ్లకు నీళ్లు, తెలంగాణ ప్రజలకు బూడిద: కెటిఆర్

హైదరాబాద్: తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. సిఎం రేవంత్ బుధవారం ఎపి సిఎం చంద్రబాబుతో కలిసి కేంద్ర జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో బనకచర్ల విషయంపై చర్చ జరగలేదని సిఎం రేవంత్ తెలిపారు. అయితే ఈ సమావేశం కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు.ముసుగు వీడింది, నిజం తేటలతెల్లమయ్యింది. 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయిందని కెటిఆర్ పేర్కొన్నారు. "నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి, తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.
బూడిద తెలంగాణ ప్రజలకి! బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో.. ఈరోజుతో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో! ఒక్క మాట గుర్తు పెట్టుకో.. ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావు! ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని

మిగతా 2లో



2లో

## చైనా పర్యటనకు ప్రధాని మోడీ!

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి.. మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి

- పలు వివరణలతో సమగ్ర లేఖ.. చట్టానికి డిమాండ్
- పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో రాజకీయ ప్రాధాన్యత



న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు.
21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు

మిగితా 2లో



2

### పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు.. మరో 24 మంది మృతి



2

### ఆ విధంగా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వంపై ఉద్యమిస్తాం: కవిత

# వాటికి ఏపి అంగీకరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమే: సిఎం

సమన్వయం పెరగాలనేదే దీని ప్రధాన ఉద్దేశమని రేవంత్ చెప్పారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి : డిప్యూటీ సీఎం భట్టి

15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడినప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, అంచనాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కొత్త సబ్ స్టేషన్లను నిర్మించాలని అధికారులను ఆదేశారు. కొత్త సబ్ స్టేషన్ నిర్మిస్తున్న ప్రాంతంలో భూమి కోల్పోయిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించే విషయంపై దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచన చేశారు.

ఇదిలా ఉండగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీగా పేరొందిన హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ కేబుల్స్ నిర్మాణం కొరకు పూర్తిస్థాయిలో డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి.. మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి

రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాంవ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.

శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లుగానే ఈ హామీ నిలబెట్టుకుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది.

ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.

అస్సాం సిఎం హిమంత బిస్వా శర్మ తనను తాను రాజా అనుకుంటారు. అయితే ఈ రాజాను కూడా ఆయన అవినీతి పనులకు అస్సామీలు జైలుకు పంపిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. అవినీతి రాజా రాజరికం ఎక్కువ కాలం సాగదన్నారు. రాష్ట్రంలోని ఛాయ్‌గాన్‌లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. శర్మ ఆయన కుటుంబం చేసిన అవినీతికి బాధ్యత వహించాల్సిందే అన్నారు. ఇప్పటికే ఆయనలో జైలు భయం పట్టుకుంది. భయం లేని కాంగ్రెస్ కార్యకర్తలు తనను జైలులో పెడుతారనే భయం శర్మకు పట్టుకుందని వ్యాఖ్యానించారు.

ఇక బిజెపి, ఎన్నికల సంఘం రెండూ ములాఖత్ అయి పనిచేస్తున్నాయి. ఏదో విధంగా బిజెపిని అధికారంలోకి తేవడమే ఎన్నికల సంఘం పని అఇందని మరోసారి ఆయన ఆరోపించారు. ఈ కలయికలో భాగంగానే మహారాష్ట్రలో ఓటర్ల జాబితా సవరణ చేయించుకుని బిజెపి గెలిచిందని విమర్శించారు. ఇదే వ్యూహం ఇప్పుడు బీహార్‌లో , తరువాత అస్సాంలో అమలు చేస్తారని ఆయన ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయి విమర్శలకు దిగారు. ఓటర్ల జాబితాల పట్ల ఇక్కడి వారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రత్యేకించి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అప్రమత్తత అవసరం అన్నారు. వచ్చే ఏడాది అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

**మీడియా నిజాలు చెప్పడం లేదు**

ఈ రోజుల్లో మీడియా నిజాలు చెప్పడం లేదు. వాస్తవాలు రాయడం లేదు. మనకు మీడియా దూరం అయింది. నిజాలు తెలియచేయకుండా వారు ఎప్పుడూ అదానీ, అంబానీని, ఇక్కడి సిఎంను, మోడీని, షాను ఆకాశానికి ఎత్తివేస్తున్నారు. నేలమీది వాస్తవాలకు దూరంగా ఉంటున్నారని ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం వ్యవహారాలు కానీ, మీడియా తప్పుడుదారి కానీ కాంగ్రెస్‌ను ఏమీ చేయలేవని, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభజంనం తప్పదని జోస్యం చెప్పారు.

దేశంలో సిద్ధాంతాల వైరం సాగుతోంది. విద్వేష విభజనల ఆర్ఎస్ఎస్ ఓ వైపు, సత్యం అహింసల కాంగ్రెస్ మరో వైపు నిలిచాయని రాహుల్ చెప్పారు. బిజెపి పాలనతో ఇప్పుడు రెండు హిందూస్థాన్‌లు వెలిశాయి. ఒకటి కొందరు బిలియనీర్లతో కూడినది, వారు విలాస వివాహాలు, విందులు వినోదాలు సాగుతుంటాయి. మరో వైపు సామాన్యుడు పన్నుల మోతలతో, ధరల వాతలతో వేగుతుంటాడని వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఉపాధి లేమితనం ఉందన్నారు.

# కలబందను ఇలా ఉపయోగిస్తే చాలు.. మీ అందం మరింత రెట్టింపు అవుతుంది..!

చాలా మంది ఇళ్లలో కలబందను పెంచుకుంటారు. ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అలాగే సౌందర్య సాధన ఉత్పత్తుల్లోనూ కలబందను వాడుతారు. కలబందలో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని ఉపయోగించి చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. ఇది చర్మ కణాలను అభివృద్ధి చేస్తుంది. ఉన్న కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. కలబందలో సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. కనుక చర్మానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ, బి12 ఉంటాయి. అనేక మినరల్స్, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కలబందలో అధికంగా ఉంటాయి. ఇవన్నీ చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి.



**నేరుగా రాయవచ్చు..** కలబంద గుజ్జులో సహజసిద్ధమైన హైడ్రేటింగ్ గుణాలు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల అన్ని రకాల చర్మాలకు కలబంద ఎంతగానో పనిచేస్తుంది. ముఖ్యంగా సున్నితమైన లేదా ఇరిటేషన్ ఉన్న, ఎండ వల్ల కందిపోయిన చర్మాన్ని తిరిగి పూర్వ రూపం వచ్చేలా చేస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జును ఆకుల్లోంచి సేకరించాలి. దీన్ని మీ ముఖంపై నేరుగా అప్లై చేయాలి. మెడపై కూడా రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు వేచి ఉండాలి. లేదా రాత్రి పూట రాసి ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడ తలు, మచ్చలు పోతాయి. మెడపై ఉండే నల్లదనం తగ్గుతుంది.

**నిమ్మరసంతో వాడితే..** కలబందలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు, నీరు అధికంగా ఉంటాయి.ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మానికి హాయి లభిస్తుంది. చర్మం త్వరగా మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో ఎరుపుదనం తగ్గిపోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మంపై నేరుగా కలబంద గుజ్జును రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజులో 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. మొటిమలను తగ్గించడంలోనూ కలబంద బాగానే పనిచేస్తుంది. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద రసంలో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని మొటిమలు లేదా మచ్చలపై రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమలు తగ్గిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.

**యవ్వనంగా కనిపించాలంటే..** కలబందను వాడడం వల్ల చర్మం తన సహజసిద్ధమైన సాగే గుణాన్ని అలాగే ఉండేలా చేస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. కలబంద గుజ్జులో కొన్ని చుక్కల విటమిన్ ఇ ఆయిల్‌ను కలిపి ముఖానికి మాస్క్ లా వేస్తుండాలి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖం కాంతివంతంగా మారుతుంది. కలబందను ఉపయోగించి ఫేస్ మాస్క్‌ను కూడా తయారు చేయవచ్చు.

ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జులో కొద్దిగా పసుపు వేసి కలపాలి. ఇందులోనే 1 టేబుల్ స్పూన్ పెరుగు లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ ప్యాక్ వల్ల ముఖంపై ఉండే మృత కణాలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ఇలా కలబందను ఉపయోగించి అందాన్ని మరింత మెరుగు పరుచుకోవచ్చు.

# షుగర్ పేషెంట్స్.. ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?

ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చేసుకుంటున్నారు. అన్నంను పూర్తిగా పక్కనబెట్టి.. రొట్టెల వైపు మొగ్గు చూపుతున్నారు. అది జొన్న రొట్టె కావొచ్చు.. గోధుమ పిండితో తయారు చేసిన చపాతీలు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం. అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు.



ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచిదే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.

**మలబద్ధకం నివారణకు..** రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్ధకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**బరువు నియంత్రణకు..** బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

# వాళ్లకు నిధులు, వీళ్లకు నీళ్లు, తెలంగాణ ప్రజలకు బూడిద: కెటిఆర్

తప్పకపడతాం!" అంటూ ఎక్స్ వేదికగా కెటిఆర్ రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి సవాల్ విసిరారు. తెలివిలేక కాళేశ్వరాన్ని కూలేశ్వరం అంటున్న సిఎం.. కూలిందంటున్న మేడిగడ్డ బరాజ్ మీదనే చర్చ పెడదాం%ॐ%అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి తాము విసిరిన సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. గతంలో చర్చకు రా అని సవాలు విసిరి.. మూడు రోజులు సమయం ఇచ్చి మరీ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయారని ఎద్దేవా చేశారు. చర్చకు వస్తవా.. అని పిలిచి పారిపోయిన పిరికిసన్నాసి రేవంత్ రెడ్డి అని ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు మరొకసారి చర్చకు వస్తావా అని రేవంత్ రెడ్డి అడుగుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం దళిత బంధు సాధన సమితి సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా.. అని సిఎం సవాల్ విసిరారని, నాగార్జునసాగర్ కట్టమీద కాదు కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసురుతున్నామని చెప్పారు. ఇప్పటికే తమ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి వచ్చి మరి ఈ మేరకు సవాల్ విసిరారని, దమ్ముంటే ముఖ్యమంత్రి మేడిగడ్డ బరాజ్ మీద చర్చకు తాము విసిరిన సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నీళ్లిచ్చిన నాయకుడు కెసిఆర్ అని రేవంత్‌కు తెలిసి కూడా ఆయన అబద్దాలు మాట్లాతున్నాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి పదేపదే దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. సిఎం తనను దొంగ లెక్క చూస్తున్నారని పదేపదే మాట్లాడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే ఏం చేస్తారో చేసుకోండి%ॐ% నన్ను కోసుకు తింటారా అంటూ రేవంత్‌రెడ్డి రంకెలు వేస్తున్నారన్నారని మండిపడ్డారు.

# న్యాయవాదులు రాజకీయాల్లోకి రావాలి: బిజెపి చీఫ్

చెప్పారు. ప్రజలకు సేవలందించడానికి న్యాయవాదులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యసభ, లోక్‌సభలో సుమారు 250 మంది న్యాయవాదులు ఎంపీలుగా ఉన్నారని ఆయన తెలిపారు. అరుణ్ జైట్లీ, కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి వంటి ప్రముఖ న్యాయవాదులు వేర్వేరు పార్టీలకు చెందిన వారైనా కోర్టుల్లో కలిసి పని చేశారని ఆయన గర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు నశిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులను ప్రజలు అసహ్యించుకునే రోజులు వస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. అసెంబ్లీలో వాడుతున్న పదజాలం, బూతులను ప్రజలు వినలేకపోతున్నారని, అసెంబ్లీ సమావేశాలను చూడాలంటే ప్రజలు భయపడుతున్నారని ఆయన తెలిపారు. కాబట్టి యువ న్యాయవాదులు రాజకీయాల్లోకి వచ్చి అంకితమైన భావంతో ప్రజలకు సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని, విలువలు పెంచాలని రామచందర్ రావు కోరారు. ఈ సందర్భంగా రామచందర్ రావును న్యాయవాదులు పార్టీలకు అతీతంగా ఘనంగా సన్మానించారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోడీ!

**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సులో భారతదేశం తరఫున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది.

గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ప్రధాని మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

# ఆ విధంగా ఆర్డినెన్స్ ఇస్తే. ప్రభుత్వంపై ఉద్యమిస్తాం: కవిత

**హైదరాబాద్:** 25 వేల మంది బిసిలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పునరుద్ఘాటించారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యుపిఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటివరకు రాజకీయంగా ఎలాంటి అవకాశం దక్కని కులాలకు రాజకీయ రిజర్వేషన్ల ఫలాలు దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని.. అది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని, దానికి వెంటనే ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగిరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు.. మరో 24 మంది మృతి

**లాహోర్ :** పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహోర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని, గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహోర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది. ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది. పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. సహాయ కార్యక్రమాలు సరిగ్గా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

సత్యమేవ జయతే



## కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



సత్యమేవ జయతే :మోమిన్ పెట్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేద ప్రజలు తన సొంత ఇంటి కలను నిజం చేసుకుంటున్నారు. బుధవారం మండల పరిధిలోని రాళ్లగుడుపల్లి గ్రామం మరియు ఎల్లమ్మ గడ్డ తండా లో గ్రామపంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్యఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ అవస్థలు పడుతున్న మాకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మా పేదరికాన్ని గురించి మాకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి గోవర్ధన్ రెడ్డి గుట్టమీద భాస్కర్ భూమని శ్రీను భూమిని ప్రభాకర్ గుట్ట మీది తండా ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల గురించి జాగ్రత్తలు పాటించాలి..

## వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.....ప్రస్తుతం ముఖ్యంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని ప్రజలను కోరారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, మెదడు వాపు , చికున్ గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ఈ వ్యాధులు మన ఇల్లు, పరిసరాలలో సాధారణంగా పెరిగే అనాఫిలస్, క్యూలెక్స్ మరియు ఏడిస్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా ఈ సీజన్లో అక్కడక్కడ తరచుగా మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతాయి.

మలేరియాలి: చలి, వణుకుతో కూడిన జ్వరము వస్తుంది. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స చేసినట్లైతే మలేరియా వ్యాధి తీవ్రత పెరగకుండా జాగ్రత్త పడవచ్చు. లేనియెడల కొన్నిసార్లు నెలల తరబడి బాధపడాల్సి వస్తుంది. మలేరియా ఫాల్సిపేరం కేసులలో తగు చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారవచ్చు. దోమ కాటు లేకుండా మలేరియా వ్యాప్తి కాదు.

డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమ కాటు వలన ఒకరి నుండి మరొకరికివ్యాప్తి చెందుతుంది.డెంగ్యూ వ్యాధి లక్షణాలు: 1)ఎముకలు కండరాలు కీళ్ల నొప్పులతో కూడిన తీవ్రమైన జ్వరం

2) తీవ్రమైన తలనొప్పి

3) చర్మంపై దద్దుర్లు

4) కళ్ళలో నొప్పి

5) వాంతి వచ్చిన అనుభూతి కలగడం

పై లక్షణాలలో ఏ రెండు లక్షణాలు కనిపించినా వెంటనే డెంగ్యూ నిర్ధారణ పరీక్ష చేయించుకుని చికిత్స పొందాలి.

డెంగ్యూ వ్యాధి నిర్ధారణలి: ప్రస్తుతము డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. మీకు డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని అనుమానించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని సంప్రదించి తగు చికిత్స పొందాలి.

దోమల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలులి

1) ఇంటి పరిసరాలు,ఇంటిలో వాడి పారేసిన వస్తువులలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలి.

2) ఇంటి కిటికీలు, డోర్ ల గుండా ఇంటిలోకి దోమలు ప్రవేశించకుండా దోమలను నియంత్రించే దోమ తెరలను బిగించాలి.

3) కనీసం వారానికి ఒకసారి ఇంటిలో నీటిని నిలువ చేసే పాత్రలను పూర్తిగా ఖాళీ చేసి డ్రై డే పాటించాలి. ఇలా చేయడం వలన దోమల పెరుగుదలను నిర్మూలించవచ్చు.ఇంటి ఆవరణలో నిలువ నీరు లేకుండా చూసుకోవాలి.

4) ఇంటి పై ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు పెట్టి ఉంచాలి. లేనియెడల దోమలు పెరిగే ఆవాస కేంద్రాలుగా మారవచ్చు.

5) ఇంటి పరిసరాలలో ఉన్న మురుగు నీటి వ్యవస్థలో చెత్త, చెదారం అడ్డుపడి నీరు నిలువకుండా చూసుకోవాలి.నీరు నిరంతరం పారుతున్నట్లయితే దోమల పెరుగుదలకు అవకాశం ఉండదు.

6) నిద్రిస్తున్నప్పుడు శరీరాన్ని పూర్తి కప్పి ఉంచేలా దుస్తులు ధరించడం చాలా ముఖ్యం మరియు దోమల నియంత్రణ రిపలెంట్స్, మస్కిటో కాయిల్స్ ను వాడవలసి ఉంటుంది మరియు దోమతెరలను వాడడం ద్వారా దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్త పడవచ్చు.

డయేరియా మరియు డీసెంట్రిలి వర్షాకాలంలో నీటి కాలుష్యం వలన గాని, ఈగలు లేదా ఇతర కీటకాల వలన గాని డయేరియా, డీ సెంటరీ, అతిసారం వంటి జబ్బులు ప్రబలవచ్చు. కాబట్టి ప్రజలందరూ ఆహార పదార్థాలను వేడివేడిగా ఉన్నప్పుడే భుజించాలి. ఆహార పదార్థాలపై మూతలు పెట్టి ఉంచాలి. రోడ్డుల వెంట లభించే ఆహార పదార్థాలను తినకూడదు.

ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు డెంగ్యూ నిర్ధారణ కాకుండా డెంగ్యూ చికిత్స చేయవద్దని, డెంగ్యూగా అనుమానిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు రాపిడ్ టెస్ట్ కిట్ ల ద్వారా కాకుండా ఎలిసా పరీక్ష విధానం ద్వారా మాత్రమే నిర్ధారణ చేసి డెంగ్యూ చికిత్స ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెంగ్యూ నిర్ధారణ అనంతరం చికిత్స అందించినట్లయితే ఆ పేషంట్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తప్పక అందజేయాలి.

ముఖ్యంగా జిల్లా ప్రజలందరికీ విన్నవించినది ఏమనగా దోమల పెరుగుదలను నియంత్రించడమే కాక దోమ కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు.

అంతేకాక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల పట్ల వెంటనే ప్రతిస్పందించేందుకు ఎపిడెమిక్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కుక్కల దాడిలో 15 మేక పిల్లల మృతి

సత్యమేవ జయతే - రాజాపూర్ మండల్, జడ్చర్ల నియోజకవర్గం దారుణ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి %-% రైతుకు వ్యక్తిగతంగా పరామర్శ, తక్షణ సాయం

రాజపూర్ మండలంలోని కుచ్చరక్కల్ గ్రామంలో 15 మేక పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు గ్రామానికి చేరుకొని బాధిత రైతు మల్లయ్య గారిని పరామర్శించారు. వెంటనే రూ. 25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో కళాశాలలో అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని డిమాండ్!

## రాష్ట్ర ప్రభుత్వం పీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి!..



### రాష్ట్ర ప్రభుత్వం పీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి!..

### బుక్స్ యూనిఫామ్ అధిక ధరలకు అమ్ముతున్న ప్రైవేటు స్కూల్ ల పై చర్యలు తీసుకొని పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేయాలి..

### కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య...

### సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.

వికారాబాద్:కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా ఆఫీస్ ముందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఉప్పలి మల్కయ్య,..మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్య వ్యాపారాన్ని అరికట్టాలని పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచితంగా విద్య హక్కు చట్టం ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా లొ ప్రైవేట్ పాఠశాలలు నారాయణ స్కూల్,శ్రీ చైతన్య స్కూళ్లలో అధిక ఫీజుల దోపిడి జరుగుతుంది.బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో అడ్మిషన్ పేరుతో అధిక ఫీజుల దోపిడిని ఆరికట్టడంలో జిల్లా విద్యాధికారి,జిల్లా స్థాయి అధికారులు విఫలం అయ్యారని అని అన్నారు.వికారాబాద్ జిల్లా వ్యాపితంగా ఎంఈఓ లు ప్రైవేటు స్కూల్ యజమానులతో కుమ్మక్కై విచ్చలవిడిగా అధిక ధరలకు బుక్స్ యూనిఫామ్స్ పర్మిషన్ లేని బిల్డింగ్లలో రాత్రి పగలు అమ్ముకుంటున్న వాటిపై చర్య తీసుకోకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు.జిల్లా ప్రభుత్వ అధికారులు,జిల్లా డీఈవో, కలెక్టర్ గారు స్పందించి ప్రైవేటు పాఠశాలాల యజమానులపై చర్య తీసుకోవాలని వికారాబాద్ జిల్లాలొ అనుమతి లేని పాఠశాలల పై కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ పీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమాని నిర్వహించడమే కాదు ప్రభుత్వ ఉద్యోగులు,పిల్లలు ఎంపీ,ఎమ్మెల్యే ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ అందరు ప్రభుత్వ బడులలో వారి పిల్లల్ని చేర్పించాలని అప్పుడే నిజమైన బడిబాట కార్యక్రమానికి ఉపయోగం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం విద్యకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ ప్రైవేట్ పాఠశాలలో ఇష్టాను సారంగా ఫీజులు దోపిడివి చేస్తూ అడ్మిషన్ పేరుతో స్టేషనర్ పేరుతో దీంతో ఒక్కొక్క విద్యార్థితో,విద్యార్థుల తల్లిదండ్రులకు అనేక భారం అవుతున్న పరిస్థితి ఉంది వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఫీజుల నియంత్రణ విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని.

పేద,మధ్యతరగతి కుటుంబంలో ఉన్నటువంటి విద్యార్థులు చదువుకోవాలంటే చదువుకు దూరమయ్యే పరిస్థితి కనపడుతుదనీ అన్నారు.

## కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం: మెతుకు ఆనంద్..





సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లాబుధవారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌లి.. అన్నంలో పురుగులు రావడం మరియు ఫుడ్ పోయిసన్ జరగడంతో మర్పల్లి మండల కేంద్రంలోని మర్పల్లి కేజీ బీవీ మరియు సిరిపురం హాస్టల్ లను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

విద్యార్థులు త్వరగా కోలుకోవాలని కోరారు.

గురుకులాల్లో తరుచూ ఫుడ్ పాయిజన్ అనేది అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

ప్రభుత్వ నిర్లక్ష్యం ఖరీదు ఎన్నో ప్రాణాలు బలి.

ఫుడ్ పాయిజన్ జరిగిన తర్వాత విద్యార్థులకు సకాలంలో చికిత్స అందించకపోవడంతో ప్రాణాల మీదకు వస్తోంది.

విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ..? ఇప్పుడు ఎవరిని పంపాలి జైలుకు..?

ఫుడ్ పాయిజన్ అయిన వసతి గృహాల్లో అందరు విద్యార్థులకు ముందస్తుగా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఆసుపత్రికి తరలించి, మంచి వైద్యం అందించాలని కోరుతున్నారు.

మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి?

నాటి సంక్షేమ పాఠశాలలు నేడు దుర్భర స్థితికి వచ్చాయి.. దీనికి కారణం ఎవరు..?

చేతనైతే గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి.

రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు, కల్తీలేని ఆహారం కోసం ధర్నాలు



%ఴ% రాస్తారోకోలు మరియు వసతి గృహాల్లో పిల్లలకు కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు లాంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయి.

ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ని సార్లు విద్యార్థుల సమస్యలను లేవనెత్తనా, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా, పత్రికలు మరియు మీడియా ఎన్నిసార్లు తమ గళం వినిపిస్తున్నా.. విద్యాశాఖ మంత్రి లేని మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లేదు.

రాష్ట్రంలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా... కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నా... చర్యలు మాత్రం లేవు ఎందుకు...?

ప్రభుత్వం ఇకనైనా కళ్ళు విప్పి చూడకుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోతుంది కాబట్టి ఇప్పటికైనా కళ్లు తెరిచి పిల్లల భవిషత్తు కోసం ఆలోచన చేయాలి డిమాండ్ చేశారు..

## రాజశేఖర్ ఆత్మహత్య కేసు విచారణలో జాప్యంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపాటు

సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : మండలంలోని అగర్‌గూడకు చెందిన రాజశేఖర్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హత్య ఘటన చోటుచేసుకుని నెలరోజులు కావస్తున్నా ఇంతవరకు కేసు పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు.

నిందితుడు బెయిల్ మీద బయటకి వచ్చాడని, సాక్షులను బెదిరింపులకు గురిచేసే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు విచారణలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటివరకు సాక్షుల వాంగ్మూలం సేకరించలేదని ఆరోపించారు. కేసులో కీలకమైన ఆధారాలు, సాక్షులు, రాజశేఖర్ మరణ వాంగ్మూలం ఉన్నా, కేసులో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు.రాజశేఖర్ ఆత్మహత్యకు కారణం కృష్ణతో పాటు ఆయన సతీమణి పాత్ర కూడా ఉందని బాధితులు ఆరోపిస్తున్నా అధికారులు



ఎందుకు ఆమెపై కేసు పెట్టడం లేదని నిలదీశారు. పేద కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట కార్యకర్తలు షరీఫ్, బాబాజీ, దేవాజీ, నవీన్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కొక్క మొక్క ఒక జీవిత రక్షణ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

సత్యమేవ జయతే - నవాబ్‌పేట్ మండలం, జడ్చర్ల నియోజకవర్గం

యన్మన్ గండ్ల %ఖ్లాఋ% పాఠశాలలో వన మహొత్సవంలో భాగంగా మొక్కలు నాటిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిజడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు నవాబ్‌పేట్ మండలంలోని యన్మన్ గండ్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (%ఖ్లాఋ%) నిర్వహించిన వన మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.



## కౌసల్య కాలనీ వాటర్ ట్యాంక్, పార్క్ స్థలాన్ని కాపాడాలి.. ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణీ మల్యాల...





సత్యమేవ జయతే, జూలై 16, ఒకత్సుల్లాపూర్ ప్రతినిధి :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కౌసల్య కాలనీ లో వాటర్ ట్యాంక్ ఉన్న పార్క్ స్థలాన్ని కబ్జా చేయడానికి వాటర్ ట్యాంక్ కూల్చి వేసే ప్రయత్నం అడ్డుకోవాలని మరియు పార్కును అభివృద్ధి చేయాలని మల్యాల రమణి నిజాంపేట మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయి నికుంజ్ లేఅవుట్లో 2004లో లేఅవుట్ అభివృద్ధి చేయబడినప్పుడు నిర్మించబడిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ఉండేది, కానీ లేఅవుట్ ప్రకారం ఈ ప్రాంతం సుమారు .. 300 చదరపు గజాలు విస్తీర్ణంలో పార్క్ నందు వాటర్ ట్యాంక్ పాతదిగా మారి పనిచేయకపోవడం అనే కారణంతో కూల్చివేసి పార్కు కబ్జా చేయాలని ఒక మాజీ ప్రజా ప్రతినిధి ఆలోచన చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కావున వాటర్ ట్యాంక్ కేవలం 21 సంవత్సరాల క్రితమే నిర్మించిందని అటువంటి కాంక్రీట్ ఓవర్ హెడ్ ట్యాంకుల సగటు జీవితకాలం దాదాపు 30-50 సంవత్సరాలు ఉంటుందని అందువల్ల ప్రైవేట్ వ్యక్తులు వాటర్ ట్యాంక్ కూల్చివేతపై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు సరైన సర్వే నిర్వహించాలని మరియు పార్క్ స్థలాన్ని కూడా కాపాడి దానిని అభివృద్ధి చేసి ప్రజలకు అప్పగించు కల్పించేందుకు వినియోగంలోకి తేవాలని మున్సిపల్ కమిషనర్ను వినతి పత్రం ద్వారా కోరారు.

## మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి..మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ.. మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం -.టి.రామ్మోహన్ రెడ్డి......



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..బుధవారం పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి ఎమ్మెల్యే, %డి% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్థానిక నాయకులు అధికారులతో కలిసి మహిళ సంఘాలకు ఒక కోటి 19 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మహిళలు శక్తివంతులు అయి ఉండాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వివిధ రకాల పథకాలను మహిళల పేరిట ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు.
మహిళలను కోటీశ్వరులను చేయడానికి గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా వ్యాపారాల్లో ప్రోత్సహించడానికి వడ్డీ లేని రుణాలను ఇస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలను మహారాణులను చేస్తున్నామని తెలిపారు.లి
పరిగి నియోజకవర్గానికి 5143 రేషన్ కార్డులు మంజులయ్యాయని తెలిపారు.
నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి %డి% షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగింది.

## నేటివ్ ఇండియన్స్ వాలంటీర్స్ ఫోర్స్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా తలారి సాయి కుమార్



నేటివ్ ఇండియన్స్ వాలంటీర్స్ ఫోర్స్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా తలారి సాయి కుమార్

సత్యమేవ జయతే - సంగారెడ్డి

సంగారెడ్డి : నేటివ్ ఇండియన్స్ వాలంటైర్స్ ఫోర్స్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తలారి సాయి కుమార్ ను నియమించిన జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత మూలనివాసుల హక్కులను సంస్కృతిని కాపడుకునేందుకు కృషి చేయాలని అలాగే ఎన్ ఐ ఎఫ్ సంస్థ కొరకు నాలో శక్తి ఉన్నంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం పనిచేస్తూ అలాగే నాకు అప్పచెప్పిన బాధ్యతల ప్రకారం సంగారెడ్డి జిల్లాలో మండలాల్లో ప్రతి గ్రామంలో సుమారు పదివేల మందిని వాలంటీర్లుగా తయారు చేస్తానని అవసరమైతే ఏ సమస్యకైనా నిలబడి పోరాడుతానని అలాంటి శక్తివంతమైన ఫోర్సును తయారు చేస్తూ నిరంతరం ప్రతి పల్లెల్లో ప్రతి మండలాల్లో వారి సమస్యలను జిల్లా స్థాయికి మరియు రాష్ట్రస్థాయికి తీసుకెళ్ళి వారికోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేటివ్ ఇండియన్ వాలంటీర్ ఫోర్స్ రాష్ట్ర చీఫ్ పల్సనూరు శేఖర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విక్రమ్, ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణ, నీలి దండు రాష్ట్ర అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు



సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : వ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో నిర్వహిస్తున్న కల్లు తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం ఆకస్మిక దాడులు చేశారు. తయారీ కేంద్రంలో లభించిన తెల్లకల్లు శాంపిల్లను సేకరించారు. ఆ బాటిళ్లకు నిబంధనల ప్రకారం సీల్ వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ సమ్మయ్య మాట్లాడుతూ.. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రైడింగ్స్ జరుగుతున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలోనే తాజాగా దాడులు నిర్వహించినట్లు సీఐ సమ్మయ్య తెలిపారు. సేకరించిన తెల్ల కల్లు బాటిళ్లను సీజ్ చేసి నిజామాబాద్‌లోని కెమికల్ ల్యాబ్‌కు తరలించినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి రానున్న రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సాగర్, రమేష్, కవిత పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు




సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : మానవ అక్రమ రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారి జోగేంద్ర సింగ్ హెచ్చరించారు. బుధవారం తాంసి మండలం పొన్నారి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
బాలల హక్కులు, మానవ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వాలంటీర్ గంగన్నతో కలిసి గ్రామస్తులకు చైల్డ్ లేబర్, మానవ అక్రమ రవాణా ప్రభావాలు, దీనివల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల కార్మికులను పనుల్లో నియమించుకుంటే శారీరకంగా, మానసికంగా నష్టం జరుగుతుందని తెలిపారు.
మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అనేక కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తు చేశారు. చిన్నారులను బడులకు కాకుండా పనులకు వెళ్లాలని బలవంతపెడితే, ఇతర ప్రాంతాలకు తరలిస్తే శిక్షలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగన్న, మాజీ ఎంపీటీసీ విలాస్, నాయకులు గడుగు గంగన్న, చింతలపెల్లి రామన్న, శివలింగయ్య, అశోక్, శివన్న, యువకులు లంకేశ్వర్, మల్లన్న పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఎస్టీయూ కృషి



సత్యమేవ జయతే - తాండూర్ తాండూర్ : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల సాధనకు రాష్ట్రోపాధ్యాయ సంఘం 75 సంవత్సరాలుగా అలుపెరగని కృషి చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భట్టరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ పారదర్శకంగా చేయాలని, పాఠశాల స్థాయిలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయుల యొక్క వృత్తిపరమైన పనులను వెంటనే పూర్తిచేయాలని కోరారు.
ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకంటే ముందే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాగుకు నాణ్యమైన విద్యుతు అందించాలని గంబీరావుపేటలో రైతుల ఆందోళన



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించాలని రైతులు డిమాండ్ చేస్తూ రోడ్డుపై బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడూ వ్యవసాయానికి కరెంటు సరిపడా ఇవ్వకపోవడంతో నాటు వేయడానికి దుక్కి దున్నిన మడులు సైతం ఎండిపోతున్నాయని వారు ఆవేదన చెందారు. వానాకాలం వరి పంట సాగు ఆరంభంలోనే కరెంటు సరిగా ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.
లో వోల్టేజ్ లేకుండా నాణ్యమైన నిరంతరంగా 18 గంటలు అందించాలన్నారు. నాటు వేయడానికి కూలీలను పిలిచి కరెంటు లేకపోవడంతో వాపస్ పంపించాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుక్కులు ఎండిపోవడంతో తిరిగి దున్నడంతో అదనంగా ట్రాక్టర్ కిరాయి భారం పడుతుందని మండిపడ్డారు. వ్యవసాయానికి తక్కువ వోల్టేజ్ తో అరకొరగా కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్లు కాలిపోయి పంటలు ఎండిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

సత్యమేవ జయతే



## ప్రతి పల్లెకు బీటీ రోడ్లు : ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.. రూ.20కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి నియోజకవర్గంపూడూరు మండలం చిట్టెంపల్లి నుండి లాల్ పహాడ్ వరకు నూతనంగా రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.లి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి. మాట్లాడుతూ...ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ప్రతి పల్లెకు బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లేన్లుగా రోడ్డును నిర్మిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం,అభివృద్ధిపై దృష్టి పెట్టిందని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే. తెలిపారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం



సత్యమేవ జయతే - నవాబ్ పేట్ మండలం,జడ్చర్ల నియోజకవర్గంవాబ్ పేట్ మండలంలోని రేకుల చౌడపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ హౌసింగ్ ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు పాల్గొని భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరుత భయం రంగంలోకి అధికారులు



సత్యమేవ జయతే - మహబూబ్నగర్ జిల్లా మహబూబ్నగర్ శివారులో చిరుత సంచారంతో పట్టణవాసులు భయం భయంతో గడుపుతున్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి, ఎస్పి డి. జానకి అధికారులు స్వయంగా పర్యవేక్షించారు పోలీస్,అడవి శాఖ అధికారులు ప్రత్యేక బృందాలతో డ్రోన్, %ఎఎ% కెమెరాలు బోన్లు ఏర్పాటు చేశారు. చిరుత కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పట్టణ వాసులకు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆడ చిరుత ఉన్నట్లు అటవి శాఖ అధికారులు గుర్తించారు

### మైక్రో ఫైనాన్స్ పేరిట నిరుద్యోగులకు మోసం




సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామంటూ ఫైనాన్స్ సంస్థ మోసానికి పాల్పడింది. పట్టణంలోని జాదవ్ కృష్ణ అనే వ్యక్తి డిజిటల్ మైక్రో ఫైనాన్స్ పేరిట కార్యాలయాన్ని ప్రారంభించారు. తమ కార్యాలయంతో పాటు ఫైనాన్స్ ఇవ్వడం వసూలు చేయడం లాంటి ఉద్యోగాలు ఇస్తామంటూ ఒక్కొక్కరు వద్ద నుంచి రూ. 20వేలు వసూలు చేశారు.జిల్లా కేంద్రంతోపాటు ఉట్నూర్ ప్రాంతంలో దాదాపు 300 మంది నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. నెలరోజులుగా రేపు మాపు ఉద్యోగం అంటూ డబ్బులు ఇచ్చిన వారిని మభ్యపెడుతూ వచ్చారు. బుధవారం కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో అక్కడికి చేరుకున్నవారు ఆందోళన చేపట్టారు. నిరుద్యోగుల నుంచి వసూళ్లకు పాల్పడిన డిజిటల్ మైక్రో ఫైనాన్స్ నిర్వాహకులు జాదవ్ కృష్ణ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## స్థానిక ఎన్నికల్లో కామ్రేడ్లు సత్తా చాటాలి.. సీపీఐ జిల్లా కార్యదర్శి

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కామ్రేడ్లు సత్తా చాటి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి, సుందరగిరి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కామ్రేడ్లు పట్టు సాధించాలని, మండలంలో పూర్వ వైభవం కోసం కమ్యూనిస్టులు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా కార్యకర్తలు ముందుకు వెళ్లాలన్నారు. నాటి వైభవం కోసం సమిష్టిగా కృషి చేస్తే కామ్రేడ్లు పట్టు సాధించే అవకాశం ఉందన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడాలన్నారు.

ఈ సమావేశంలో మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, జిల్లా



కార్యవర్గ సభ్యుడు అందే స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, జిల్లా నాయకులు అందే చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి చంద్రయ్య, కూన లెనిన్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పంజాల శ్రీనివాస్ ను ఆయా గ్రామాల సీపీఐ గ్రామ శాఖ ల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

## నేటివ్ ఇండియన్స్ వాలంటీర్స్ ఫోర్స్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా తలారి సాయి కుమార్

సత్యమేవ జయతే - సంగారెడ్డి

సంగారెడ్డి : నేటివ్ ఇండియన్స్ వాలెంటైర్స్ ఫోర్స్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తలారి సాయి కుమార్ ను నియమించిన జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ములనివాసుల హక్కులను సంస్కృతిని కాపడుకునేందుకు కృషి చేయాలని అలాగే ఎన్ ఐ ఎఫ్ సంస్థ కొరకు నాలో శక్తి ఉన్నంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం పనిచేస్తూ అలాగే నాకు అప్పచెప్పిన బాధ్యతల ప్రకారం సంగారెడ్డి జిల్లాలో మండలాల్లో ప్రతి గ్రామంలో సుమారు పదివేల మందిని వాలంటీర్లుగా తయారు చేస్తానని అవసరమైతే ఏ సమస్యకైనా నిలబడి పోరాడుతానని అలాంటి శక్తివంతమైన ఫోర్సును తయారు చేస్తూ నిరంతరం ప్రతి పల్లెల్లో ప్రతి మండలాల్లో వారి సమస్యలను జిల్లా స్థాయికి మరియు రాష్ట్రస్థాయికి తీసుకెళ్తూ వారికోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేటివ్ ఇండియన్ వాలంటీర్స్ ఫోర్స్ రాష్ట్ర చీఫ్ పల్వనూరు శేఖర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విక్రమ్, ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణ, నీలి దండు రాష్ట్ర అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సమగ్రాభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం.. మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్ బాబు




సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల సభలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 26 వేల కోట్లు మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేశామని పేర్కొన్నారు. మహిళలను వ్యాపార వాణిజ్యవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనాథలైన 15 ఏళ్లు దాటిన బాలికలకు, 60 ఏళ్లు దాటిన వృద్దురాళ్లకు మహిళా శక్తి సంఘాల్లో సభ్యత్వం ఇవ్వాలని సూచించారు.

దసరా వరకు మహిళలకు చీరల పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘం సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షలు, సాధారణంగా మరణిస్తే రూ. 2 లక్షల వరకు లోన్ మాఫీ అవుతుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరిణించిన నలుగురి కుటంబాలకు రూ.10 లక్షల చొప్పున చెక్కులు అందించామని వెల్లడించారు.

మహిళలందురు ఐక్యంగా ఉండి ఆర్థికంగా ఎదిగి, వ్యాపారవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పాం సాగును మరింత పెంచాలని, వరి, మిర్చి, పత్తి సాగును తగ్గించాలని సూచించారు. ఆయిల్ పాం టన్నుకు రూ. 25వేలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పెద్దపల్లి తిరుమాల జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతిపల్లిలో తిరుమల పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నెల రోజుల్లో వీ హబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 1 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి, కృష్ణ నది జలాలను మన వాటా ప్రకారం తీసుకొని తీరుతామని స్పష్టం చేశారు.బనకచర్లను ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. గోదావరి నది పరిహార ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చాకే మిగిలిన జలాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

- రూ. 23.05 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కు ల అందజేత

పెద్దపల్లి నియోజక వర్గంలోని మహిళా సంఘాలకు రూ. 23. 05 కోట్ల బ్యాంక్ లింకేజీ వడ్డీలేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు మంత్రులు అందజేశారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు పెట్టిన 9 అద్దె బస్సులు ప్రారంభించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు దాసరి వేణు, జల్ద అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మామునూర్ 4వ బెటాలియన్ లో డీఐజీ వార్షిక తనిఖీలు



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : మామునూర్ 4వ బెటాలియన్ లో టీజిఎస్పి, బెటాలియన్ డీఐజీ సీ సన్నీ బుధవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. మొదటగా బెటాలియన్ కమాండెంట్ బీ రామ్ ప్రకాష్ పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు. అనంతరం డీఐజీ గౌరవ వందనం స్వీకరించి బెటాలియన్ వార్షిక తనిఖీలో భాగంగా మోటార్ ట్రాన్స్ పోర్ట్, బెటాలియన్ వెల్ఫేర్,హెడ్ క్వార్టర్, యూనిట్ హాస్పిటల్, పెట్రోల్ బంక్, క్యుయం ఆఫీసులను తనిఖీ చేసి వాటి నిర్వహణ సక్రమంగా ఉందని తెలిపారు.

బెటాలియన్ కార్యనిర్వాహణ సక్రమంగా ఉండడంపై కమాండెంట్ ను అభినందించారు. ఈ సందర్భంగా డీఐజీ బెటాలియన్ సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 17 జూలై 2025

# మంథనిలో ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలు



సత్యమేవ జయతే – మంథని మంథని : గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర బెస్తలు బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర బెస్తలు తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా ఆలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గోదావరి వరకు తరలి వెళ్లారు.ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్‌తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలను ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనంతరం గోదావరి తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెపై గంగమ్మ తల్లి, గౌరమ్మ, మత్స్యగిరింద్ర, చేప, తాబేలు ప్రతిమలను పెట్టి వివిధ రకాల పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఆనంతరం గంగ, గౌరమ్మలతో పాటు మత్స్యగిరింద, చేప, తాబేలు ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగాపుత్రులు ప్రసాదంగా స్వీకరించడంతో పాటు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, అంకరి ప్రకాశ్, అంబటి సతీష్, అంబటి శ్రీనివాస్, గట్టయ్య, సొల్ల స్వామి, అటికేటి నరేష్, అంకరి శివమురళీ, అటికేటి కోటేష్, మోసం నర్సయ్య, జీదుల రాజేందర్, మోసంశంకర్‌లతో పాటు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజా సేవకుడు తొలిసారి గోదావరిఖనికి వచ్చిన హరీష్




సత్యమేవ జయతే – గోదావరిఖనిగోదావరిఖని : సప్త సముద్రాలు దాటి.. అగ్ర రాజ్యంకు వెళ్లి ఉన్నతోద్యోగంలో స్థిరపడినా పుట్టిన గడ్డను మరువలేదు. ఈ ప్రాంత రుణం తీర్చుకోవాలని వీహెచ్ఆర్ ఫౌండేషన్ సంస్థను స్థాపించాడు. ఎన్నారైగా ప్రజాసేవకు శ్రీకారం చుట్టి వేలాది కుటుంబాలకు ఆర్థిక తోవ చూపించాడు. నియోజక వర్గంలో వలంటీర్లను నియమించి ఎంతోమందికి ఆపన్నహస్తం అందించాడు. ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే ఆర్థిక సాయం పంపించాడు. ఇంతకాలం తానెవరో కనిపించకపోయినా.. పది మందికి తన సాయం అందితే చాలనుకున్నాడు.

తద్వారా అనతి కాలంలోనే ఈ ప్రాంతానికి సుపరిచితుల్లో వీహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాల్ల హరీష్ రెడ్డి ఒకరయ్యారు. అంతేగాక అమెరికాలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వీరాభిమానిగా అక్కడ పార్టీ కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవడంతో కేటీఆర్‌కు సన్నిహితుడిగా మెదిలాడు. అలా ప్రజాసేవలో అలుపెరుగని ప్రయాణం చేస్తున్న హరీష్ రెడ్డి ఒక్కసారిగా ఇక్కడి ప్రజల్లో ప్రత్యక్షమయ్యాడు. అమెరికా నుంచి స్వదేశానికి వచ్చిన ఆయన మొదటిసారిగా గోదావరిఖనికి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.కాగా, వ్యాల హరీష్ రెడ్డికి ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వలంటీర్లు ఘనంగా స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో భారీ స్వాగత ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రజలతో ముఖాముఖి పరిచయాలు లేకపోయినా ఆదరణను చూసి భావోద్వేగంకు లోనయ్యారు. బీఆర్ఎస్ నుంచి ఇక పూర్తి స్థాయిలో ప్రత్యక్షంగా రాజకీయాల్లో ఉంటానని ప్రకటించారు. ముందుగా ప్రధాన చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.

ఎన్నారైగా ఆయన సేవలను గుర్తు చేసుకొని పలువురు అభినందనలతో ముంచెత్తారు. తాను రాజకీయాల్లోకి వచ్చినా ప్రజాసేవకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సేవలు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఆ సంస్థ వలంటీర్లకు హరీష్ రెడ్డి నూతనోత్సాహం నింపారు.

ఇదిలా ఉండగా అమెరికాలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నవారికి సాయం చేయాలంటే హరీష్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి ఆయన స్పందించి ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం పంపించేవాడు. ఆ సాయం బాధితులకు అందడానికి కొద్ది రోజుల సమయం పట్టేది. ఇప్పుడు తమ ఫౌండేషన్ అధినేత ఇక్కడికే పూర్తిగా రావడంతో వీహెచ్ఆర్ ఫౌండేషన్ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయంటూ రామగుండం టీం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. స్వాగతం పలికిన వారిలో నగర పాలక సంస్థ మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను, మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, జాహెద్ పాషా, వీహెచ్ఆర్ ఇన్చార్జి సిగిరి రాము, మధుబాబుతోపాటు అధిక సంఖ్యలో వలంటీర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డబ్బులిస్తేనే ఇసుక లోడింగ్.. లేకుంటే బంద్.. లోడింగ్ కోసం రోజుల తరబడి నిరీక్షణ

## - పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఆందోళన చేసిన ఇసుక లారీ డ్రైవర్లు





సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : తాడిచర్ల బ్లాక్ –2 ముత్తారం మండలం ఖమ్మంపల్లి ఇసుక క్వారీలో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు మారింది. ఉచితంగా ఇసుక లోడింగ్ చేయాల్సి ఉన్న లారీకి రూ. 3వేల నుంచి రూ.5వేల దాకా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే లోడింగ్ బంద్ చేస్తామని బెదిస్తున్నారని బాధిత లారీ డ్రైవర్లు అవేదనతో బుధవారం ఖమ్మంపల్లి నుంచి పెద్దపల్లి కలెక్టరేట్‌కు తరలివచ్చి కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఇసుక లారీ డ్రైవర్లు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

'తాడిచర్ల బ్లాక్ –2 ముత్తారం మండలం ఖమ్మంపల్లి ఇసుక క్వారీలో డబ్బులు ఇస్తేనే లోడింగ్ చేస్తున్నారని, లేకుంటే లోడింగ్ చేయటం లేదు. సిరియల్ ప్రకారం కాకుండా రూ. 5వేలు ఇచ్చిన వారికి లోడిండ్ చేస్తున్నారు. వారం పది రోజులుగా లోడిండ్ కోసం నిరీక్షణ చేస్తున్నామని, స్నానం, తిండికి తిప్పలు పడుతున్నాం. తెచ్చుకున్న బియ్యం, కురగాయలు కూడా అయిపోయినవి. పస్తులుంటున్నాం' అని హైదరాబాద్ చెందిన ఇసుక లారీ డ్రైవర్లు బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఆందోళన చేశారు.

ప్రాజెక్ట్ ఆఫీసర్(పీవో), కాంట్రాక్టర్, సిబ్బంది కుమ్మకై సిరియల్‌ను తుగ్గలో తొక్కి అక్రమంగా రూ. 5వేలు తీసుకోని ఇసుక లోడింగ్ చేస్తున్నారని బాధిత లారీ డ్రైవర్లు ఆరోపించారు. అక్రమంగా లోడింగ్ చేయటాన్ని ప్రశ్నిస్తే గత రెండు రోజులుగా సిరియల్ లోడింగ్‌ను బంద్ చేశారని తెలిపారు. సిరియల్ ప్రకారం లోడింగ్ చేయాలని డిమాండ్ చేశారు.

– లోడింగ్‌కు రూ. 5వేలు వసూలు.. : తేజోవత్ రాజు నాయక్, లారీ డ్రైవర్, హైదరాబాద్

తాడిచర్ల బ్లాక్ –2 ఖమ్మంపల్లి ఇసుక క్వారీలో రోజుకు 100 లారీల దాకా లోడింగ్ అయ్యే అవకాశం ఉంది. కానీ ప్రస్తుతం 300 –400 లారీలు సీరియల్‌లో ఉన్నాయి. ఉచితంగా లోడింగ్ చేయాల్సి ఉన్న సిరియల్‌లో ఉన్న లారీ కూ లోడింగ్‌కు రూ. 2700, సిరియల్ లేకుండా ఈ రోజు వచ్చిన లారీని ఈ రోజే లోడింగ్ చేస్తే రూ. 5000 తీసుకుంటున్నారు. ఒక రోజులో 50 సిరియల్ లారీలు, మరో 50 సిరియల్ లేని లారీలు లోడింగ్ చేస్తున్నారు. దీంతో సిరియల్‌లో ఉన్న లారీ డ్రైవర్లు వారం రోజులు నిరిక్షణ చేయాల్సి వస్తుంది.

– తిండి, స్నానాకి తిప్పలు.. : నాగుపల్లి నాగరాజు, లారీ డ్రైవర్, హైదరాబాద్

సిరియల్‌లో ఉంటే వారం రోజుల తర్వాత లోడింగ్ అవుతుంది. వారం రోజులు పాటు తిండికి, స్నానానికి ఇబ్బందులు పడుతున్నాం. తెచ్చుకున్న కురగాయలు, బియ్యం అయ్యే పోతే పస్తులుంటున్నాం. వ్యవసాయ మోటర్ల వద్ద స్నానం చేస్తే రైతులు కోపం చేస్తున్నారు. అక్రమ లోడింగ్‌ను ఆపాలి. పారదర్శకంగా ఉచితంగా లోడింగ్ చేయాలి.

# స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కోరుతూ సీఎం రేవంత్‌కు పోస్ట్ కార్డులు




సత్యమేవ జయతే – ఇల్లెందుఇల్లెందు : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం సీఎం రేవంత్‌రెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా అర్జీ పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బుధవారం ఇల్లెందు పట్టణంలోని జూనియర్, డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులతో కలిసి ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేశ్ మాట్లాడుతూ.. విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మర్చిపోయిందన్నారు. రాష్ట్రంలో 8 వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.

ప్రభుత్వం విడుదల చేయని కారణంగా డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేని పక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఈ.ప్రశాంతి, నాయకులు పి.ప్రవళిక. నరేశ్, సిద్దు, రాము, లోకేశ్ పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో గులాబీ జెండా ఎగరాలి.. పార్టీని కార్యక్రమాలు మరింత విస్తరింపజేయాలి



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ పార్టీ జెండాలు ఎగరాలని, ఇందుకోసం ప్రతీ కార్యకర్త నాయకులు అంకితభావంతో పనిచేయాలని క్లస్టర్ ఇంచార్జిలు సూచించారు. మండలంలోని ఇటికలపల్లి, రామచంద్రపురం గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాలు బుధవారం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సమావేశంలో పార్టీ నాయకులకు దిశా నిర్దేశాలను తెలియజేస్తూ బీఆర్ఎస్ గెలుపులో అందరూ కలిసికట్టుగా పార్టీ నిర్ణయించిన వ్యక్తిని ఏకగ్రీవంగా గెలిపించుకునే విధంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దల నరసింహారావు, పెద్దిరాజు రెడ్డి సూచించారు.

మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఇన్చార్జి గుర్రం నాగరాజు, యెనగందుల కృష్ణ కొండ,మల్లికార్జున్, బిట్ల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ పాల్ రెడ్డి, మాజీ సర్పంచి వెంకట రెడ్డి గారు మాజీ ఉప సర్పంచి ఇంద్రా రెడ్డి, మాజీ ఎంపీటీసీ కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, సోషల్ మీడియా మండల్ కన్వీనర్ పడిగెల కరుణాకర్ రెడ్డి, రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, సీనియర్ నాయకులు ఎస్ కనకయ్య, కాగితాల నాగరాజు, బీఆర్ఎస్ ఇటుకలపల్లి రామచంద్రపురం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అదేవిధంగా జనగామ శాసనసభ్యుడు, అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలం పోచ్చన్నపేట గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జిలు మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి , మాజీ కౌన్సిలర్ వంకుడోతు అనిత, జనగామ పట్టణ నాయకులు తిప్పారపు విజయ్, మండల నాయకులు ఇర్రి రమణారెడ్డితో కలిసి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ రెడ్డి, ఫిరోజ్, కిష్టయ్య, బాలకృష్ణ, భాస్కర్, సిద్ధార్థ, ఐలయ్య, బాలచందర్, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏసీబీ దాడులు

## - కాస్మొటిక్ వస్తువుల నిధులపై ఆరా తీసిని అధికారులు




సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ నుండి విద్యార్థులకు అందిస్తున్న కాస్మొటిక్ వస్తువులు, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత ప్రమాణాలతో అందించడం లేనది పలువురు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు ఏసీపీ అధికారి సాంబయ్య తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ నుండి విద్యార్థులకు అందించిన కాస్మొటిక్ వస్తువులు, విద్యార్థుల భోజన సదుపాయాలకు అందించిన వాటిలో మెనూ ప్రకారం పాటించటం లేదని కళాశాలలో బాలికల కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరా, తాగునీటి సదుపాయం, టాయిలెట్స్, డ్రైనేజీ వంటి అన్ని వసతులు సక్రమంగా లేవని తనిఖీలల్లో తేలినట్లు తెలిపారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు, లీగల్ మెట్రోలాజికల్ జిల్లా ఆడిట్ అధికారులు సమన్వయంతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంకూడా అందించడం లేదని తేలినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ రిపోర్టును ఉన్నతాధికారులకు అందజేసి ఉన్నతాధికారుల ఆదేశానుసారం బాధ్యులపై చర్యలు ఉంటాయని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

సత్యమేవ జయతే



## రోడ్డెక్కిన రైతన్నలు .. గద్వాల ఐజ రహదారిపై ఐదు గంటలు కొనసాగిన నిరసన







సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని బింగి దొడ్డి గ్రామ స్టేజీ వద్ద సీడ్ పత్తి రైతులు రాస్తారోకో నిర్వహించారు. సుమారు వెయ్యి మంది రైతులు దాదాపు 5 గంటల పాటు రహదారిపై బైటాయించడంతో ఇరువైపుల రాకపోకలు నిలిచిపోయాయి. నడిగడ్డ కుల పోరాట సమితి అధ్యక్షుడు గోంగొళ్ళ రంజిత్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, పల్లయ్య, చిన్న రాముడు, బీజేపీ నాయకులు రామచంద్రా రెడ్డి రైతులకు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురవడంతో సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లు కుమ్మక్కై రైతులకు మాయ మాటలు చెప్పి విత్తనాలను నాటించారని, విత్తనాలు నాటి సుమారు 50 రోజులు అవుతున్న కంపెనీలు, ఆర్గనైజర్లు రైతులకు ఏ విషయం విత్తనాల కొనుగోలు ప్రస్తావన తీసుకురాకపోవడంపై మండిపడ్డారు.

ఇప్పటికే ఎకరాకు 50 నుంచి 60 వేల వరకు పెట్టుబడి పెట్టామని, ఇందుకు నష్టపరిహారంగా ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. క్రాసింగ్ పెట్టే సమయంలో మాట మార్చి ఎకరాకు రెండు క్వింటాల్ విత్తనాలు తీసుకుంటామని చెప్పడం సబబు కాదని వాపోయారు. రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

గద్వాల డీఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సీఐ టాటా బాబు, తహసీల్దార్ జ్యోతి, ఎస్సై శ్రీనివాసరావు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేసిన ఫలించలేదు. కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చేంత వరకు ధర్నాను విరమించేది లేదని రైతులు పట్టు పట్టారు. దీంతో డీఎస్పీ మొగిలయ్య , జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్‌తో ఫోన్‌లో సంప్రదించారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలో సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. రాస్తారోకోలో ఐజ, గట్టు, మల్దకల్, మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## అత్యంత వెనుకబడిన కులాలను తక్షణమే ఓబీసీ జాబితాలో చేర్చాలి



సత్యమేవ జయతే – అంబర్‌పేట్ అంబర్‌పేట్ : తెలంగాణలో అత్యంత వెనుకబడిన 28 కులాలను తక్షణమే ఓబీసీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ను తెలంగాణ 28 కులాల ఓబీసీ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. ఈ మేరకు బుధవారం కమిటీ చైర్మన్ వెన్న ఈశ్వరప్ప, అధ్యక్షుడు చట్ట శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మోహన్ చౌహాన్, కార్యదర్శి బోరెద ప్రవీణ్ కుమార్, కోశాధికారి వేముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జాజేరావు వేదాకర్ తదితరులు విద్యానగర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆర్ కృష్ణయ్యను కలిశారు.అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వరప్ప మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 28 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని జాతీయ బీసీ కమిషన్ కు సిఫారసు చేసిందని, బీసీ కమిషన్ పూర్తిగా అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి, బీసీ మంత్రిత్వ శాఖకు నివేదిక సమర్పించిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలో తమను ఓబీసీ జాబితాలో చేరుస్తానని హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు.రాజ్యసభలో తమ గళాన్ని వినిపించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకువచ్చి, 28 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా తమ కులాలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, విద్య రంగంలో రిజర్వేషన్లు అందక తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉన్నత చదువులకు తమ పిల్లలు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పీడిత వర్గాలకు రాయల చంద్రశేఖర్ జీవితం అంకితం










సత్యమేవ జయతే – ఇల్లెందు

ఇల్లెందు : రాయల చంద్రశేఖర్, ఎల్లన్న, యాదన్న తమ జీవితమంతా పీడిత ప్రజల పక్షాన నిలబడి సోషలిస్ట్ విప్లవం కోసమే జీవితం అంతా పోరాడారని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్‌సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. బుధవారం ఇల్లెందు పట్టణంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభ సందర్భంగా ఇల్లెందు పట్టణం జేకే కాలనీలో ఏర్పాటు చేసిన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాల, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవనం వరకు ర్యాలీ తీశారు. ట్రస్ట్ భవనం కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాయల చంద్రశేఖర్, ఎల్లన్నస్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్లవ జీవితంపై ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో చంద్రశేఖర్ మీటింగ్ హాల్ నామకరణం చేసి ప్రారంభించారు.

అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మైనార్టీలను శత్రువులుగా ఎంచుకుని వేటాడి చంపుతున్నారన్నారు. పౌర, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, దాడులకు తెగపడుతూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని, దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నట్లు తెలిపారు.

సభకు సిపిఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అధ్యక్షత వహించారు. సిపిఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రమక్క, కేజీ రామచందర్, చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ జీవిత సహచరి విమల, కెచ్చల రంగారెడ్డి, ముద్ద భిక్షం, నాయిని రాజు, జగ్గన్న, అమర్ల పూడి రాము, అజ్మీర బిచ్చ, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణ, బుర్ర వెంకన్న, యాకూబ్ శావలి, రేస్ బోసు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం : మేయర్

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని, అందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్‌పల్లి జోన్ షిరిడీ హిల్స్ కాలనీలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

మొక్కల నీటి అవసరాలకు ఉద్దేశించిన బోరు మోటారును ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో వన మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా భాగస్వామ్యంతో 25 లక్షల మొక్కలను నాటడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సీజన్ మొత్తం మొక్కలు నాటుతామని



చెప్పారు. లక్ష్య సాధనకు నగరంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేస్తామన్నారు.

మొక్కలు నాటడంలో నగర పౌరులు క్రియాశీకల భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రతి పౌరుడు 'ఏక్ పేడ్.. మాకే నామ్' అనే నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్క నాటాలన్నారు. మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మొక్కలు నాటడంవల్ల పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించినవారమవుతామని చెప్పారు. ఆకుపచ్చని హైదరాబాద్ లక్ష్యంగా గ్రేటర్ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు.

వార్డుల వారీగా వనమహోత్సవం లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రభుత్వ టార్గెట్‌ను పూర్తి చేస్తామని అన్నారు. మొక్కలు నాటడంపైనే కాకుండా వాటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో భాగస్వామ్యమైన విద్యార్థులు గో గ్రీన్ అంటూ నినాదాలు చేయగా వారితో కలిసి మేయర్, కమిషనర్ ఫోటోలు దిగి అభినందించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, యుబీడీ అదనపు కమిషనర్ సుభద్రా దేవి, కార్పొరేటర్ రావుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ విజయలక్ష్మి మాదిగలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : ఎమ్మార్పీఎస్

సత్యమేవ జయతే – బొల్లారం బొల్లారం : నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని, ఆమె వెంటనే మాదిగ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆమె ఇంటిని ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ హెచ్చరించారు. బుధవారం బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల దురహంకార ధోరణితో ఎమ్మార్పీఎస్ దిమ్మెను కూల్చిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని బర్తరఫ్ చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి వెంటనే మా మాదిగ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, కూల్చిన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మను తిరిగి అదేచోట



పునర్నిర్మించాలని అన్నారు.అధికార బలంతో అన్యాయంగా ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఉపసహరించుకోవాలని అన్నారు. తాను మాదిగ ఓట్లతో జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యే అయ్యానని, నేడు ముఖ్యమంత్రిని అయ్యానని ప్రగల్బాలు పలికే రేవంత్ రెడ్డి.. మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార బలంతో తమపై అక్రమ కేసులు పెట్టించిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీరుపై తక్షణమే స్పందించి, మేయర్ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

మేయర్ విజయలక్ష్మి మాదిగలను అవమానించడమే కాకుండా అన్యాయంగా అక్రమ కేసులు పెట్టించిందని మండిపడ్డారు. వెంటనే విజయలక్ష్మిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నేత అజిత్ కళ్యాణ్, మక్కల అశోక్, నరసింహ, మధుకర్, విష్ణు, వెంకట్, ప్రవీణ్, గిరిబాబు, రమేష్, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### వరి నారు మడుల్లో నీరు ఎక్కువైతే రోగాలు పడే అవకాశం

### - ఇంచార్జి ఏడీఏ రాజ్‌నారాయణ



సత్యమేవ జయతే – రామాయంపేట

రామాయంపేట : వరి నారు మడుల్లో నీరు ఎక్కువగా ఉంటే వరి నాటుకు పనికి రాకుండా పోతుందని.. అందుకోసం రైతులు వరినారు మడుల్లో ఎక్కువగా నీటిని ఉంచవద్దని రామాయంపేట వ్యవసాయ శాఖ ఇంచార్జి సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ అన్నారు.బుధవారం రామాయంపేట శివారు ప్రాంతంలోని వరినాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం పంట వద్దే రైతులకు పలు సూచనలు చేశారు. వరినాట్లపై రైతులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. మడుల్లో నాట్లు వేసే ముందు కూడా వరి కొనలను కత్తిరించి నాట్లను వేయాలన్నారు. అంతేగాకుండా కొద్ది రసాయనాల్లో వరికొనలను ముంచి నాటుకు తీసుకెళ్లాలన్నారు.రైతులకు ఏమైనా సమస్యలు అనుమానాలు ఉంటే నేరుగా మండలాల్లని వ్యవసాయ కార్యాలయాల్లోగాని లేక రైతు వేదికలో కానీ ఉండే ఏఈవోలను సంప్రదించాలన్నారు. వరి పంటలకు రసాయనాలను మోతాదులో చల్లాలని.. లేకుంటే దిగుబడి తక్కువ వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు.వరికి రోగాలు రాకుండా ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాజు, సాయికృష్ణ, సందీప్, రాజు రైతులు ఉన్నారు.

### చిప్స్ గోదాంలో అగ్నిప్రమాదం.. కాలిపోయిన సామాగ్రి



సత్యమేవ జయతే – జగద్గిరిగుట్ట జగద్గిరిగుట్ట : తిను బండారాల చిప్స్ గోదాంలో అగ్ని ప్రమాదం జరుగగా.. సరుకు మొత్తం కాలిపోయింది. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి, పాపిరెడ్డి నగర్‌లో జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు సూర్య ఎంటర్ ప్రైజెస్(ఆలు చిప్స్ కంపెనీ) పేరుతో పాపిరెడ్డి నగర్‌లో గోదాం నిర్వహిస్తున్నారు.

ప్రమాదవశాత్తు బుధవారం తెల్లవారుజామున గోదాములో మంటలు అంటుకున్నాయి. నివాస ప్రాంతాల్లో గోదాము ఉండటంతో కాలనీలో పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సంఘటనలో నిలువచేసిన చిప్స్ సామాగ్రి కాలిపోయింది.

స్థానికుల సమాచారంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేసారు. ప్రమాదంలో సామాగ్రి కాలిపోయినా ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

నివాసాల నడుమ ఇలాంటి పరిశ్రమలు గోదాములు కొనసాగకుండా చూడాలని స్థానికులు కోరారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వక్ఫ్ భూముల వేలం.. ప్రభుత్వ ఖజానాకు గండి



సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా వక్ఫ్ భూముల వేలంపాట నిర్వహించాడని కృష్ణ మండలం గుడపల్లి గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు.
బుధవారం బుడబులూరు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 818 (6.11) వక్ఫ్ భూముల వేలంపాట విషయంపై చుట్టుపక్కల రైతులకు గానీ ఆ గ్రామంలోని సంబంధిత వ్యక్తులకుగానీ ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా దేవిశ్రీ శాస్త్రి బయో ఫ్యూయాల్ ప్రైవేట్ లిమిటెడ్ మెట్రిక్ కంపెనీవారికీ కేవలం 65 వేల రూపాయలకు ఒక సంవత్సరంపాటు మాత్రమే వేలంపాట పాడి దక్కించుకున్నట్లు ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాసులు ఓ ప్రకటన విడుదల చేశారు.
అయితే ఈ వక్ఫ్ భూములు రైతుల సమక్షంలో మాత్రమే వేలంపాట నిర్వహించాల్సి ఉండగా ఇక్కడ ప్రైవేట్ కంపెనీ వ్యక్తులు కేవలం ఒక నలుగురు సమక్షంలో మాత్రమే వేలంపాట నిర్వహించడంతో తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు గుడెబల్లూరు గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు.
రైతులకు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పజెప్పుతారని గ్రామస్తులు ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివాసులు ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నం చేయగా అందుబాటులో రాకపోవడంతో కృష్ణ మండల ఎమ్మార్వో గ్రూప్ లో ప్రైవేటు వ్యక్తులకు ఈ వక్ఫ్ భూములు వేలంపాట నిర్వహించవచ్చా అనే విషయంపై ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేకపోయారు.

## ఆయిల్‌పామ్ సాగుతో నికర ఆదాయం : జేడీహెచ్ బాబు



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు నికర ఆదాయం పొందవచ్చని రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమ శఖ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారి బి.బాబు అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామంలో రైతు పగిల్ల లింగస్వామి పొలంలో చేపట్టిన ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్‌ను పరిశీలించి ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ పంట సాగును ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకి కేవలం రూ.20కే ఒక మొక్క అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి యేటా ఎకరాకు రూ.4,200 సబ్సిడీని, డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీ, చిన్నకారు రైతులకు 90 శాతం, ఓసీలకు 80 శాతం రాయితీపై అందిస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో ఎకరాకు ఏడాదికి నికరంగా రూ.1,50,000 ఆదాయం పొందవచ్చన్నారు. నల్లగొండ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీరు అందుబాటులో ఉన్నందున రైతులు ముందుకు రావాలని కోరారు.
నల్లగొండ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి అనంతరెడ్డి మాట్లాడుతూ.. మన నల్లగొండ జిల్లాకు ఈ సంవత్సరం ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 6,500 ఎకరాలు. అయితే ఇప్పటికే 6,100 ఎకరాలకు రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి రావుల విద్యాసాగర్, మునుగోడు మండలం ఏఓ పద్మజ, పతంజలి కంపెనీ నల్లగొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కూనిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఏఈఓ నరసింహ, మునుగోడు మండల పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ పాలకూరి స్వామి పాల్గొన్నారు.విషయంపై ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేకపోయారు.

## రౌడీషీటర్ హత్యకేసులో బిజెపి ఎమ్ఎల్ఏ అరెస్టు



భారతీనగర్‌లో రౌడీషీటర్ శివప్రకాష్ అలియాస్ బిక్లుశివును కారులో వచ్చిన ఆగంతకులు హత్య చేశారు. శివప్రకాష్ తల్లి ఎదుటే ఈ హత్య జరిగింది. మృతుడి తల్లి ఫిర్యాదుపై బీజేపీ ఎమ్ఎల్ఏ, మాజీ మంత్రి భారతి బసవరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శివప్రకాష్ తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఇనుపరాడ్లతో తన కుమారుడిని చావ బాదారని, శివప్రకాష్ స్నేహితుడు అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతడిపై కూడా దాడి చేశారని ఆరోపించింది. తాను గట్టిగా అరవగానే చుట్టూ ఉన్న జనం వచ్చారని,హంతకులు తెల్లని స్కార్పియో వాహనం, టూవీలర్‌పై పరారయ్యారని పేర్కొంది.
వారిని చూస్తే తాను గుర్తు పడతానని ఆమె పోలీసులకు చెప్పింది. డిజిపి డి దేవరాజ్, జాయింట్ కమిషనర్ రమేష్ బనోథ్, సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. నిందితులు బసవరాజ్‌తోపాటు జగదీష్ , కిరన్, విమల్ , అనిల్ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.బసవరాజ్‌ను ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితునిగా నమోదు చేశారు. ఫిబ్రవరి 11న కిటానూర్ లోని శివప్రకాష్ ఆస్తిని జగదీష్, కిరణ్ ఆక్రమించుకున్నారు.

# నల్లగొండ తాసీల్దార్ కార్యాలయాన్ని అర్బన్, రూరల్‌గా విభజించాలి

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో జనాభా అధికంగా ఉండటంతో ప్రజలు త్రీవమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని నల్లగొండ తాసీల్దార్ కార్యాలయాన్ని అర్బన్ అండ్ రూరల్‌గా విభజించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో బుధవారం సీపీఎం నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్షన్నర మందికి పైగా జనాభా ఉన్న నల్లగొండ మండలంలో వీఆర్ఓ, వీఆర్ఏల వ్యవస్థ లేకపోవడంతో కులం, ఆదాయం, జనన, మరణ ధ్రువప్రతాలు, భూమి సమస్యల పరిష్కారానికి ప్రజలు రోజూ గంటల తరబడి క్యూలలో నిలబడి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.
ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చే వాగ్దానాలు అమలవడం లేదని విమర్శించిన ఆయన, వెంటనే అర్బన్, రూరల్ మండలాలుగా విభజించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, నల్లగొండ %-% ముశంపల్లి %-% కన్నేకల్ %-%




నల్గొండ %-% నర్సింగ్‌భట్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 15 నెలలు గడిచినా పనులు పూర్తి కాలేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ పాల్గొన్నారు.

# నల్లగొండ సమగ్ర అభివృద్ధికి బలమైన ఉద్యమాలు

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడానికి నిర్ణీత కాల వ్యవధిని ప్రకటించి అందుకు సరిపడా నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణకు త్రీవ అన్యాయం చేసి నీటిని తరలించుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించడానికి క్రుటలు చేస్తుందని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టును సీపీఐ త్రీవంగా వ్యతిరేకిస్తుందన్నారు.
– ఫార్మా కంపెనీల ఏర్పాటును ప్రజలు వ్యతిరేకించాలి
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్, కరువు పీడిత సమస్యలతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలు ఇప్పుడు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యంతో అనారోగ్యలాకు గురై ప్రాణాలను పణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ప్రాంతంలోని కిష్టాపురం, గట్టుప్పల, చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలు నెలకొల్పేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని, వాటిని త్రీవంగా వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ ప్రాంతంలోని దివిస్ కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆ ప్రాంతంలో ఎక్కడ బోర్ వేసినా కెమికల్ ఆయిల్‌తో కూడిన రంగు మారిన కెమికల్ నీరే వస్తుందన్నారు. దివిస్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు.
– ఆయిల్‌పామ్ పరిశ్రమ నెలకొల్పాలి
నల్లగొండ జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందని, ప్రస్తుత




పరిస్థితుల్లో రైతులు ఆయిల్‌పామ్ సాగుకు మొగు చూపుతున్నందున ప్రభుత్వం జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమను నెలకొల్పాన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను సీపీఐ స్వాగతిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే తమిళనాడు రాష్టం తరహాలో 42 శాతం రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. ఈ నెల 15న దేవరకొండలో జరిగిన పార్టీ జిల్లా 23వ మహాసభలో జిల్లా కార్యదర్శిగా నెల్లికంటి సత్యం, సహాయ కార్యదర్శులుగా పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్‌తో పాటు 45 మంది కౌన్సిల్ సభ్యులు, 13 మంది కార్యవర్గ సభ్యులను ఏక్రగీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, టి.వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్ద శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- 115.5 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి, 25 వేల నగదు బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి**

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఇండ్లతో పాటు బైక్ డిక్కీల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 115.50 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి, రూ.25 వేల నగదుతో పాటు మొబైల్ ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీఎస్, నల్లగొండ %×% టౌన్ పోలీసులు, చందంపేట, పెద్దవూర పోలీసులు వివిధ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు చేస్తుండగా దొంగలను పట్టుకున్నట్లు చెప్పారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు చందంపేట మండలం పోలేపల్లి క్రాస్ రోడ్ వద్ద బైక్‌పై అనుమానాస్పదంగా వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఆపి పాప్లాన్ డివైస్ (వేలిముద్రాల తనిఖీ పరికరం)తో చెక్ చేయగా వారు పాత నేరస్తులైన బీసపోగు శాంసన్, కందరకొండ కృష్ణ కిశోర్‌గా గుర్తించినట్లు తెలిపారు.
అదుపులోకి తీసుకుని విచారించగా గతంలో పలు దొంగతనాల్లో




జైలుకు వెళ్లి ఇటీవల విడుదలై మళ్లీ దొంగతనాలు చేస్తున్నట్లు వెల్లడించారన్నారు. చందంపేట, వాడపల్లి, చింతపల్లి, ఇబ్రహీంపేట, నేరేడుచర్ల, ఏపీలోని బెల్లంకొండ, బండ్లమోటు పోలీస్ స్టేషన్ పరిధిలో 9 ఇండ్లలో, రెండు వాహన డిక్కీల్లో దొంగతనాలను చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా కందరకొండ కృష్ణ కిశోర్ పెద్దవూర, పెబ్బేరుతో పాటూ మోత్కూర్ లో మూడు డిక్కీ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు. విచారణలో వీరిపై గతంలో తమిళనాడు, ఉమ్మడి తెలుగు రాష్టాల్లో దొంగతనం కేసులు ఉన్నట్లుగా గుర్తించినట్లు చెప్పారు.
ఆదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో వన్‌టౌన్ పరిధిలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బంగారం అమ్మేందుకు దుకాణానికి వచ్చినట్లు సమాచారం రావడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా కాకినాడకు చెందిన దర్మడి దుర్గాప్రసాద్‌గా గుర్తించినట్లు చెప్పారు. నల్లగొండ పట్టణంలో ఇటీవల మూడు దొంగతనాలు చేసి బంగారం అమ్మే క్రమంలో పోలీసులకు చిక్కినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బీసన్న, సీసీఎస్ సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్ఐ శివకుమార్, విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, పుష్పగిరి, నాగరాజు, వహీద్‌పాషా, గులాం దస్తాగిరి, గణేశ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణప్రజలకు వాతావరణ శాఖ చల్లటి వార్తను చెప్పింది. వర్షాలు లేక రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. మరోవైపు ఎండ, ఉక్కపోతతో సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

గురువారం రాష్ట్రంలోని (%ువశ్రీఖఅస్త్రుఖఝ%) నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శుక్రవారం మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధపేట



జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. మిగితా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కూరిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇక హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం లేదా రాత్రి తేలికపాటి వర్షం కురుస్తుందని ఉందని తెలిపింది. పలు జిల్లాలకు ఇప్పటికే ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు ఆయా జిల్లాల్లో కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

# అందని ఆత్మీయ భరోసా..

## రెండో విడత నిధుల కేటాయింపు మరిచిన ప్రభుత్వం

సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : నిరుపేద ఉపాధిహామీ కూలీల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మీయ భరోసాను నిధుల కొరత వేధిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూములేని నిరుపేద ఉపాధిహామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా జిల్లాలో 10,199 మంది కూలీలను అర్హులుగా గుర్తించింది. జిల్లావ్యాప్తంగా 1.58 లక్షల మంది కూలీలు ఉండగా అందులో పదివేల మందిని గుర్తించి మిగతా వారిని విస్మరించారు. అర్హులుగా గుర్తించిన వారికి మొదటి విడతగా 6 కోట్ల 23 లక్షల రూపాయలను అందజేశారు. రెండో విడత గడువు దాటిపోయినప్పటికీ ఇప్పటివరకు వారికి ఆత్మీయ భరోసా నిధులు అందించడం లేదు. నిధుల కొరత ఉందని ప్రభుత్వం ఎప్పటికప్పుడు దాటవేస్తున్నది. రెండో విడతలో జిల్లాకు మరో ఆరు కోట్ల 23 లక్షలు రావాల్సి ఉంది. వెంటనే రెండో విడత ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసి తమను ఆదుకోవాలని కూలీలు కోరుతున్నారు. ఆత్మీయ భరోసా కింద ఎంపిక చేసిన ఒక్కొక్క ఉపాధి హామీ కూలీకి మొదటి విడతలో 6000 రూపాయల చొప్పున కేటాయించింది. రెండో విడతలో మరో ఆరువేల రూపాయలను ఇవ్వాల్సి ఉంది.

- అర్హులకు అందని సహాయం

జిల్లావ్యాప్తంగా ఇంకా ఎంతో మంది అర్హులు ఉన్నారని, వారందరిని గుర్తించి ఆత్మీయ భరోసా కింద సహాయం అందించాలని పలువురు కూలీలు కోరుతున్నారు. జిల్లాలో 1,58,675 మంది జాబ్ కార్డులు కలిగిన వారు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,60,278 మంది కూలీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారిలో ఎంతో మంది భూములులేని నిరుపేదలు ఉన్నారు. ఆత్మీయ భరోసాకు అర్హులమైనప్పటికీ తమను ఎంపిక చేయలేదని పలువురు వాపోతున్నారు. 2023-2024 సంవత్సరంలో 20 రోజులు ఉపాధిహామీ కూలీపని చేసిన వారికి మాత్రమే ఆత్మీయ భరోసా వర్తిస్తుందని పెట్టిన నిబంధన కూలీలకు అడ్డంకిగా మారిందని అంటున్నారు. ప్రభుత్వం మరోసారి అర్హులైన వారిని గుర్తించి ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.

- మున్సిపాలిటీల కూలీలకు అందని భరోసా

మున్సిపాలిటీలలో ఉపాధిహామీ కూలీలు లేరనే సాకుతో ఆయా మున్సిపాలిటీలను ఉపాధిహామీ పథకం నుంచి మినహాయించారు. జిల్లాలో అత్యధికంగా 16 మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లు ఉన్నాయి. వాటి పరిధిలో అనేక గ్రామీణ ప్రాంతాలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కూలీలు ఉన్నప్పటికీ ఉపాధి హామీ పనులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపాలిటీ పేరుతో ఉపాధి హామీ నిలిపివేయడమే కాకుండా ఆత్మీయ భరోసాకు కూడా నోచుకోలేకపోతున్నామని వారు వాపోతున్నారు.



మున్సిపాలిటీలలో కూడా ఉపాధిహామీ పనులను చేపట్టాలని కోర్టు ప్రభుత్వానికి సూచించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపాలిటీలో కూడా నిరుపేద భూమిలేని కూలీలకు ఆత్మీయ భరోసా అందించాలని కోరుతున్నారు.

## నాలాపై అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణం



సత్యమేవ జయతే - కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ సర్కిల్ 25లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రోజురోజుకు కుప్పలు తిప్పలుగా పేరుకు పోతున్నాయి. జీడిమెట్ల డివిజన్ 132 గోదావరి హెూమ్స్‌లో గత కొన్ని రోజుల నుండి ఓ నిర్మాణదారుడు అక్రమంగా నాలాను ఆక్రమించి దానిపై నిర్మాణం చేపట్టాడు.

అటుపై స్లాబ్ లెవెల్ నిర్మాణం చేపట్టి దానికి రంగులు వేసుకొని అక్రమంగా ఇంటి నెంబర్‌ను కూడా పొందాడు. అనంతరం అధికార యంత్రాంగాన్ని గుప్పిట్లోకి తీసుకొని యధేచ్ఛంగా బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని చేపట్టాడు.

- అక్రమ నిర్మాణదారుడికి అధికారుల అండ..

అసలే నాలాను ఆక్రమించాడు. అటుపై అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాన్ని చేపట్టడంతో





అక్రమ నిర్మాణదారుడికి అధికారుల అండ ఎంత ఉందో దీన్ని బట్టి తెలుస్తుంది. అక్రమ నిర్మాణంపై అధికారుల వద్దకు ఫిర్యాదులు వెళితే దానిని కప్పిపుచ్చుకునేందుకు ఒకటి, రెండు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శలకు తావిస్తుంది. ఒకవైపు హైడ్రా నాలాలను, చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదంటూనే మరోవైపు ఇలా దౌర్జన్యంగా అక్రమ నిర్మాణదారుడికి అధికారుల అండ లేకుండానే నాలాపై అక్రమ నిర్మాణాలు జరుగుతుందా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కాగా దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. నాలాను ఆక్రమించింది వాస్తవమే కానీ నిర్మాణం పూర్తికావచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఏమి చేయలేమంటూ సమాధానం ఇవ్వడం వెనకాల నిర్మాణదారుడికి అధికారులు వత్తాసు పలకడం అక్రమ నిర్మాణాలపై అధికారుల అండదండలు తేటతెల్లంగా మారుతున్నాయి. యధేచ్చగా నాలాను ఆక్రమించి బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణంపై సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అన్నదాత కోసం మరో కేంద్ర పథకం



%న్యూఢిల్లీ : కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ. 24 వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు. 202526 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా దీన్ని చేపట్టనున్నారు. అలాగే పునరుత్పాదక ఇంధనంలో ఎన్‌టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రోదసీలో 18 రోజులు గడిపి అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

%వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ , స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల సదుపాయం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజనను రూపొందించారు. ఈ కార్యక్రమం కోసం ఏటా రూ. 24 వేల కోట్ల వ్యయం చేయనున్నారు. మొత్తం 11 శాఖల్లో 36 పథకాలు , రాష్ట్రం లోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం , రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతిధన్‌ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షిస్తారు. దీని ద్వారా ఏటా 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నట్టు అంచనా.

ఎన్‌టిపిసి అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను మరింత అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్టు తెలిపింది. ఎన్‌టిపిసికి అధికారాల పరిధిని పెంచడానికి ప్రధాని మోడీ అధ్యక్షతన కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈమేరకు ఎన్‌టిపిసీకి రూ. 20 వేల కోట్ల వరకు పెట్టుబడి పరిధిని విస్తరించింది. అలాగే ఎన్‌ఎల్‌సిఎల్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు రూ. 7 వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పించింది. ఈమేరకు 2032 నాటికి 60 గిగావాట్ విద్యుత్ ఉత్పాదకత సాధించాలని లక్ష్యం నిర్ణయించింది. మహారత్న కంపెనీ పునరుత్పాదక ఇంధనానికి ప్రస్తుత పెట్టుబడి రూ. 7500 కోట్లకు పరిమితం చేసింది. ఎన్‌ఎల్‌సి ఇండియా లిమిటెడ్ (ఎన్‌ఎల్‌సిఐఎల్) తన యాజమాన్యం లోని అనుబంధ సంస్థ ఎన్‌ఎల్‌సి ఇండియా రెన్యూబల్స్‌లిమిటెట్ (ఎన్‌ఐఆర్‌ఎల్)కు రూ.7000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతించింది. తిరిగి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా వివిధ ప్రాజెక్టుల్లో ప్రత్యక్షంగా, లేదా ఉమ్మడి భాగస్వామ్యంగా పెట్టుబడి పెట్టవచ్చు.

సత్యమేవ జయతే



# తక్కువ ఖర్చుతో సెలవుల్లో ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ బీచ్‌లు ఇవే!





వేసవి సెలవులొచ్చాయంటే.. కొందరు పల్లెటూర్లకు పయనమవుతున్నారు. ఇంకొందరు టూర్లు ప్లాన్ చేసుకొని హాయిగా ప్రయాణాలు చేస్తున్నారు. వీలైతే ఈ సమ్మర్‌లో ఈ బీచ్‌లకు వెళ్లండి. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్, వీసాలు కావాలి. బడ్జెట్ కూడా ఎక్కువ అవుతుంది. భారతదేశంలో ఉన్న బీచ్‌లు చూస్తే చాలు ప్రపంచంలో ఉన్న భిన్నమైన బీచ్‌లన్నింటినీ చుట్టేసినట్టే. ఈ సమ్మర్ మీకు మెమరబుల్‌గా మిగలాలంటే ఈ బీచ్‌లను కచ్చితంగా చూడాలి. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబర్ దీవుల్లో ఈ బీచ్‌ని నిశ్శబ్దానికి పర్యాయపదంగా చెప్తారు. స్క్యూబా డైవింగ్, ట్రెక్కింగ్, వాటర్‌గేమ్స్, వంటి ఎన్నో సాహస క్రీడలను ఇక్కడ ప్రయత్నించవచ్చు. ఇటు వెళ్తే ఒకటి రెండు రోజులు కాదు. వారం రోజుల పాటు తిరిగినా పూర్తవ్వని చూడదగ్గ ప్రదేశాలున్నాయి. సముద్రపు ఏనుగుల మీద స్వారీ అయితే చెప్పనక్కర్లేదు.

**మరారి బీచ్ :**

కేరళలో ఉన్న ప్రతీ బీచ్ అందమైందే. అలప్పిలో ఉన్న మరారి బీచ్ పట్టణానికి నాలుగు వైపులా విస్తరించి ఉంటుంది. నగరానికి దగ్గరగా ఉండడం వల్ల విదేశీయుల తాకిడి ఎక్కువ ఉంటుంది. ఒక్కసారి ఈ బీచ్‌కి వెళ్తే మైమరిచి.. ఈ ప్రపంచం నుంచి వేరే ప్రపంచానికి వెళ్తారు. ఖరీదైన రిసార్టులు ఇక్కడ ఉంటాయి. అవి స్వర్గాన్ని తలపిస్తాయి.

**మహాబలిపురం బీచ్ :**

మన దేశంలో ఉన్న అత్యంత పరిశుభ్రమైన బీచ్‌లలో ఇది ఒకటి. నిత్యం ఆకట్టుకునే పర్యాటకులు, రకరకాల వంటకాలు, కలర్‌ఫుల్ కార్యక్రమాలు బాగుంటాయి. సాయంత్రం అలల మీద సర్ఫింగ్ చేస్తుంటే చూడాలి గానీ అక్కడినుంచి రావాలనిపించదు. ఇవన్నీ ఇలా ఉంటే.. పాండవుల రథాల వంటి ఏడవ శతాబ్దానికి చెందిన ఎన్నో చారిత్రక ఆధారాలు ఇక్కడ ఉన్నాయి.

**ఒరిస్సా బీచ్ :**

గోపాల్‌పూర్ బీచ్.. ఇది ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌కు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. గిరిజనులుండే ఈ ప్రాంతమంతా ప్రశాంతంగా ఉంటుంది. చుట్టూ హిందూ దేవాలయాలు, పురాతన కట్టడాలున్న ఈ ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ఇక్కడ పోర్టులోని లైట్‌హౌజ్ అన్నింటికన్నా ప్రత్యేకం.

**ఆర్కే బీచ్ :**

విశాఖపట్టణంలోని ఆర్కే బీచ్ గురించి తెలుగు ప్రజలకు చెప్పనక్కర్లేదు. మనకు దగ్గరలో ఉన్న అతిపెద్ద బీచ్ ఇదే. ఈ బీచ్ చుట్టూ మ్యూజియంలు, గార్డెన్స్, గేమింగ్ జోన్‌లు ఇలా ఎన్నో సదుపాయాలున్నాయి. విశాఖపట్టణానికి వెళ్తే ఆర్కే బీచ్‌తో పాటు కైలాసగిరి, అరకు, బొర్రాగుహలు ఇలా చాలా పర్యాటక ప్రాంతాలను చుట్టేసి రావొచ్చు.

**గోవా బీచ్ :**

మానసిక ప్రశాంతత కోసం ఈ మధ్య కాలంలో చాలామంది వెళ్తున్న ప్రాంతం గోవా. ఒక్కటా రెండా వందల సంఖ్యలో బీచ్‌లున్న ప్రాంతం గోవా. అక్కడి భిన్న వాతావరణం సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. గేమ్స్, డీజే నైట్స్ కొత్త లోకాల్లోకి తీసుకెళ్తాయి.

# పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!



గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి . ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర ముని స్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి. గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి. కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి. వాటిలో ఎగిరే పక్షులు, నగిషీలు, నేల మీద వాలిన డేగ, సింహం, మనిషి ముఖం వంటి ఆకృతులు ముఖ్యమైనవి. సున్నపు గుహలను అభివృద్ధి చేస్తే బొర్రా గుహలు, బెలూం గుహలను మైమరిపించేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయనడంలో అతిశయోక్తి లేదు.

## టూర్లు ప్లాన్ చేస్తున్నారా..

# ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోండి!



సెలవులొచ్చాయి. ఎండలు దంచి కొడుతున్నాయి. ఎన్ని ఎండలుంటే ఏంటి సమ్మర్ టూర్లు వేయకపోతే మనసు ప్రశాంతంగా ఉండదు కదా!పర్లేదు. వేసవిలో ప్రయాణం చేయాలనుకునే వాళ్లు ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

-ప్రయాణమే కదా ఎంజాయ్ చేస్తే పర్లేదు. ఎండలే కదా అని నిర్లక్ష్యం చేయకండి. జాగ్రత్త పడకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వడదెబ్బ తగిలి మంచానికెక్కాల్సి వస్తుంది.

-వేసవిలో దాహం ఎక్కువే అవుతుంది.కాకున్నా సరే నీళ్లు ఎంత ఎక్కువ తాగితే అంతమంచిది. ఇది చాలా ముఖ్యం. నీళ్లు ప్రయాణపు అలసట నుంచి దూరం చేయడమే కాకుండా శరీరాన్ని వాతావరణపు మార్పులు తట్టుకునేలా చేయగలవు.

-ప్రయాణమంటేనే చిరుతిండ్లు అంటారు చాలామంది. అది సహజం కూడా. కానీ ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. అసలే ఎండాకాలం ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లను, కాయలను తీసుకోవాలి. ముఖ్యంగా పుచ్చకాయ, కీరదోస వంటివాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంతలాభం.

-ఎండలకు చర్మం మండిపోతుంది. దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రయాణాలేంటో కానీ చర్మం పాడైపోయి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎండలో వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్, లోషన్ వంటివి రుద్దుకోవడం మరిచిపోవద్దు. అవి మీ చర్మాన్ని కాపాడుతాయి.

-సెలవులు ఉన్నప్పుడు బాగా నిద్రపోవాలనుకుంటాం. కానీ తిరిగి అలిసిపోతాం. కొత్త ప్రదేశాల్లో నిద్రకూడా పట్టదు. కానీ నిద్ర అవసరం. చాలాముఖ్యం కూడా. బాగా నిద్రపోయి శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వండి. సుదూర ప్రయాణాలను సురక్షితంగా చేసి ఈ సమ్మర్‌ని ఎంజాయ్ చేయండి

## ఎండలకు దూరంగా వెళ్లాలనుకుంటున్నారా..

# అయితే ఈ పర్యాటక ప్రదేశాలు మీ కోసమే!



మన దేశంలో ప్రజలు ఫ్యాన్ల గాలికి సరిపడక, కూలర్లు, ఏసీలు అంటూ వెతుక్కుంటున్నారు. చల్ల గాలికోసం వెతుకుతున్నారు. ఇంత హాట్ సమ్మర్‌లో కూడా అక్కడమాత్రం జీన్స్, స్వెటర్స్, షూస్ తప్పని సరిగా వేసుకోవాలి. లేకపోతే చలికి గజగజ వణికిపోవాల్సి వస్తుంది. ఆ ప్రదేశాలేంటి.. వాటి ప్రత్యేకతలేంటో చదివేయండి. ఎండలు మండిపోతున్నాయి. ముఖాలు మాడిపోతున్నాయి. వేడిని తట్టుకోలేక ఊటీ, కొడైకెనాల్‌లాంటి హిల్ స్టేషన్ల బాటపడుతున్నారు భారతీయులు. ఎండల విషయం పక్కన పెడితే ఇరవై నాలుగు గంటలు మంచు కురిసే దేశాల్లో పరిస్థితి ఎలా ఉంటుంది. ఇవి ప్రపంచంలోనే అత్యంత చల్లని నగరాలు.. ఈ మండుటెండల్లో వెళ్లి వేసవిని కాస్త చల్లగా మార్చుకోండి. ఈ హాట్ సమ్మర్.. కూల్ ప్రదేశాల గురించి చదివి.. వీలైనప్పుడు ఓ ట్రిప్పేసి రండి..

**అస్తానా, కజకిస్థాన్...** అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్న నగరాల్లో ఇదొకటి. శీతాకాలంలో మైనస్ 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఎనిమిది లక్షల మంది నివాసముంటారు ఇక్కడ. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ఈ నగరంలో ఉన్న నదిలో నీరు గడ్డకట్టిపోతుంది. ప్రయాణాలు సాగవు.

**వెర్కోయాన్స్, రష్యా...** ఒమైకాన్ పక్కనే ఉన్న వెర్కోయాన్స్ కూడా అతి చల్లని నగరాల్లో ఒకటి. చలికాలంలో రాకపోకలన్నీ స్తంభించిపోతాయి. యానా నది మీద ప్రయాణ రాకపోకలు జరుగవు. కేవలం హెలిక్యాప్టర్ల ప్రయాణమే సాధ్యమవుతుంది. అదొక్కటే ఏకైక మార్గం. ఇక్కడి జీవితాలు చాలా భిన్నంగా ఉంటాయి. గుడారాలు వెచ్చగా ఉండడం కోసం 24 గంటలు మంటలు పెట్టుకొని జీవిస్తారు. ఇక్కడి జనాభా కూడా చాలా తక్కువ. కేవలం 1300 మంది నివసిస్తారిక్కడ. వేట ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి.

**స్నాగ్, కెనడా...** ఇదొక చిన్న గ్రామం. కెనడాలోని యుకున్లోని అలస్కా హైవే వద్ద ఉన్నది. ఇక్కడి ప్రజలు చలికాలంలో అసలు బయట కనిపించరు.కారణం చలికి తట్టుకోలేకపోవడం. వృత్తులకు, వ్యాపారాలకు సెలవులు ప్రకటించి ఇండ్లలో ఉండిపోతారు.ఉలాన్బాతర్, మంగోలియా 13 లక్షల మంది నివాసముండే పెద్ద నగరం. మంగోలియా రాజధాని కూడా ఇదే. గుడారాల ముందు బొగ్గులతో నిప్పులను తయారు చేసుకొని వెచ్చదనంతో ఉంటారు. చలికాలంలో ఇక్కడి ప్రజలు ఇండ్లలోనే ఉంటారు. ఇక్కడి ప్రజలను వేరే దేశాలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నది అక్కడి ప్రభుత్వం.

**ఒమైకాన్, రష్యా...** ఆర్కిటిక్ సర్కిల్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో 500 మంది జనాలు మాత్రమే నివసిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతి చల్లని ప్రదేశం. ఇక్కడ జనవరి ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంది. 1933లో అత్యల్పంగా ఉష్ణోగ్రత మైనస్67.7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇక్కడ వ్యవసాయం చేయడం సాధ్యం అవదు. వెచ్చగా ఉండడానికి ఎక్కువ చేపలను ఆహారంగా తీసుకుంటారు.